సాక్షి అన్నమయ్య జిల్లా

సోమవారం । 8 । జనవరి । 2024



అందరికీ సంక్షేమం అందించిన సీఎం

ప్రజలకు సంక్షేమం అందచేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఎం. మనోహర్‌రెడ్డి అన్నారు. -8లో



భారీ స్కోరు దిశగా ఆంధ్రా

కల్నల్ సీకే నాయుడు అండర్–23 మల్టీడేస్ బీసీసీఐ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఆంధ్రా జట్టు బ్యాట్స్‌మన్ చెలరేగడంతో జట్టు భారీ స్కోరు దిశగా సాగుతోంది. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.180	రూ.250
రెండోరకం	రూ.100	రూ.178



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 126 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	340	522
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 1063.760 కిలోలు

న్యూస్‌రీల్

నేడు 'స్పందన'

రాయచోటి: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి నేడు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతోపాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా స్పందన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

17లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి

రాజంపేట టౌన్: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ విద్యార్థులు మూడో, ఐదో సెమిస్టర్‌కు సంబంధించిన పరీక్ష ఫీజును ఈనెల 17వ తేదీలోపు చెల్లించాలని యూనివర్సిటీ స్థానిక కో–ఆర్డినేటర్ డాక్టర్ బీ.పురుషోత్తం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు, ఐదోసెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 26వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

ఏకగ్రీవ ఎన్నిక



నరేంద్రనాథ్

పుల్లంపేట: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా బి నరేంద్రనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్నమయ్య జిల్లా 77వ వార్షిక సమావేశాలు మదనపల్లిలో ఎస్ఆర్‌కే కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగాయి. సమావేశం అనంతరం అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో పుల్లంపేట మండలం, కేతరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి నరేంద్రనాథ్‌ను జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా, పుల్లంపేట మండలానికి చెందిన ఉపాధ్యాయుడు ప్రసాద్‌రెడ్డిని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వల్లూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాసులను కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.

నేడు బాలికల హక్కులపై పోటీలు

రాయచోటి టౌన్: బాలికల హక్కులపై సోమవారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో శ్రీరాం పురుషోత్తం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటిలోని డైట్ కేంద్రంలో ఉదయం 9–30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. బాలికల హక్కులపై అవగాహన కల్పించి విద్య, ఆరోగ్య, పౌష్టికాహారాలకు ప్రాముఖ్యత ఇవ్వడం తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. ప్రతి విభాగానికి ఒక్కో పాఠశాలకు ముగ్గురి చొప్పున బహుమతులు అందిస్తామన్నారు.

నూతన కార్యవర్గం



జిల్లా ఫిజికల్ సైన్సు టీచర్ ఫోరం నూతన కార్యవర్గం

మదనపల్లె సిటీ: అన్నమయ్య జిల్లా ఫిజికల్ సైన్స్ టీచర్ ఫోరం నూతన కార్యవర్గాన్ని ఆదివారం తిరుపతిలో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర సంఘ అధ్యక్షుడు మోహన్‌బాబు ప్రకటించారు. అధ్యక్షుడిగా మదనపల్లె మండలం బసినికొండ జెడ్పీ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ టీచర్ ఎం.భాస్కరన్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్.ఆంజనేయులు, కార్యదర్శిగా ప్రకాష్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా పిఎల్ఎన్ శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శులుగా మురళీధర్, వెంకటసుబ్బయ్య, మహిళా కార్యదర్శిగా ఉషారాణి, ఉపాధ్యక్షులుగా రమేష్‌రెడ్డి,ఉప ప్రధాన కార్యదర్శులుగా సుబ్రమణ్యం, జగన్‌మోహన్‌రెడ్డి, డివిజనల్ కార్యదర్శులుగా మదనపల్లె అఫ్రోజ్, రాజంపేట రాజయ్య, రాయచోటి రవిప్రతాప్, పీలేరు రెడ్డిశేఖర్‌రెడ్డి, గౌరవ సలహాదారులు వెంకటశివయ్య, శివప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, అన్వర్‌సాదత్, గంగాధర్, భాస్కర్, వరప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

సంజీవరాయా..కరుణించవయ్యా



పొంగళ్లు తయారు చేస్తున్న పురుషులు

పుల్లంపేట: పుల్లంపేట మండలంలోని తిప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం సంజీవరాయస్వామి పొంగళ్ల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మగవారు వేకువజాము నుంచే స్వామివారికి పూజలు నిర్వహించారు. తర్వాత పొంగళ్ల కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆడవారికి అనుమతి లేదు

పురుషులే స్వామివారికి పూజలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. గతంలో తమ గ్రామంలోకి ఒక సాధువు వచ్చి బీజాక్షరం కల్గిన రాయిని అక్కడ ప్రతిష్టించారని , సంక్రాంతికి ముందు వచ్చే ఆదివారం ప్రతి ఏడాది పొంగళ్లు నిర్వహించుకోవాలని తెలిపారని, అప్పటి నుంచి స్వామివారికి పురుషులు మాత్రమే నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ ప్రజలు తెలియజేశారు. కోరిన కోర్కెలు తీర్చే సంజీవరాయునిగా చుట్టు ప్రక్కల గ్రామ ప్రజల నమ్మకం. మహిళలు ఆలయం వెలుపల నుండే స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

సాధికార వెలుగులు

- బడుగుల ఉన్నతే ప్రభుత్వ లక్ష్యం
- పేదవాడి ముంగిట్లోకి చేరిన సంక్షేమ ఫలాలు
- ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం
- నేడు బద్వేల్‌లో సామాజిక సాధికార యాత్ర



సభావేదిక ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలిస్తునన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

సాక్షి ప్రతినిధి, కడప: 'అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యం'..ఇది ఎన్నికల నినాదంలో ఒకటిగా ఉండేది. రాజకీయ పార్టీలు పేదలను పల్లకి మోసే బోయీలుగానే చూసేవారు. అధికారంలో భాగస్వామ్యం, సంక్షేమంలో అగ్రస్థానం చేపడుతూ పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముద్ర వేసుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆచరణలో చూపెట్టింది. నిర్దిష్ట అభివృద్ధి ఓవైపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనార్టీల ఉన్నతికి మరోవైపు కృషి చేశారు. స్వాతంత్య్రం నాటి నుంచి నాయకులు మాటలకే పరిమితమైన 'సామాజికమార్పు'నాలుగున్నరేళ్లుగా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు గర్వంగా చెప్పుకునేలా చేశారు.

- ప్రజలతో నిరంతరం కలిసిపోయి, వారిలో ఒక్కడిగా ఉంటూ విపక్షనేతగా ప్రజాపోరాటాన్ని ఎంచుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అండగా నిలిచిన ప్రజలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఆ మేరకే అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచి బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి విశేషంగా కృషి చేస్తున్నారు. పేదల సంక్షేమం కోసం నవరత్నాలు ప్రవేశపెట్టారు. తద్వారా అవినీతి లేని పాలనను తీసుకొచ్చారు. నేరుగా సంక్షేమ పథకాలను అర్హుల అకౌంట్‌కు జమ చేయడం ఆరంభించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రూ.7,984.48 కోట్లు అందించారు. అందులో ఎస్సీలకు రూ.2,000.92 కోట్లు, ఎస్టీలకు రూ.212.47 కోట్లు, బీసీలకు రూ.5,263.09 కోట్లు, మైనార్టీలకు రూ.508 కోట్లు దక్కాయి. ఇంత పెద్ద ఎత్తున జిల్లాలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు సంక్షేమం లభించిన చరిత్ర మునుపెన్నడూ లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమైందని విశ్లేషకులు వివరిస్తున్నారు. ప్రభుత్వం చేసిన మేలు చెప్పుకునేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఏకమయ్యాయి. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన బద్వేల్‌లో సామాజిక సాధికార యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలు హాజరై ప్రసగించనున్నారు.


సభ ఏర్పాట్ల పరిశీలన

బద్వేలు అర్బన్: పట్టణంలో సోమవారం జరగనున్న సామాజిక సాధికార సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పరిశీలించారు. సభావేదిక, వీఐపీ గ్యాలరీ, పార్కింగ్ వంటి అంశాలపై చర్చించారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డీఎస్పీ వంశీధర్‌గౌడ్, సీఐ యుగంధర్‌లకు సూచించారు. ముఖ్యంగా సభకు హాజరయ్యే మహిళలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

▶▶చేసిన మేలు చెప్పుకునేందుకు..

రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలుస్తోంది. మరోవైపు పెత్తందారులంతా ఒక్కటయ్యారు. ఏకతాటిపైకి వచ్చి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఓటమి ధ్యేయంగా పనిచేయనున్నారు. ఈ పరిస్థితుల్లో చేసిన మేళ్లు చెప్పుకునేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు సిద్ధమయ్యారు. బద్వేల్ కేంద్రంగా సామాజిక సాధికార యాత్రను నిర్వహిస్తున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితమైన టీడీపీ, సామాజిక స్థాయి పెంచిన వైఎస్సార్‌సీపీ పోటీ పడుతున్న నేపథ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వాస్తవ పరిస్థితులను వివరించనున్నారు.

▶▶బస్సుయాత్ర సాగేదిలా..



బద్వేలు అర్బన్: బద్వేలులో జరగనున్న బస్సుయాత్రలో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిద్దవటం రోడ్డులోని ఎన్‌జీవో కాలనీలో గల బంగారుశీనయ్య నివాసానికి చేరుకుంటారు. 11–30 గంటలకు ఎన్‌జీవో కాలనీలో మేధావుల సమావేశం, 12–30 గంటలకు బంగారుశీనయ్య నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తారు. 3 గంటలకు సిద్దవటం రోడ్డులోని సీఎస్ఐ చర్చి నుంచి ర్యాలీ జరుగుతుంది. 4 గంటల నుంచి సభ నిర్వహిస్తారు. సభకు మంత్రులు విడదల రజిని, నారాయణస్వామి, ఎంపీ వైఎస్అవినాష్‌రెడ్డి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు, ప్రముఖ నటుడు అలీ, మాజీమంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు డాక్టర్ సుధ, హఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీలు డీసీ గోవిందరెడ్డి, పోతులసునీత, మాజీ ఎంపీ బుట్టారేణుక తదితరులు హాజరు కానున్నారు.

▶▶బద్వేల్‌లో రూ.1268 కోట్లు నేరుగా లబ్ధి..



బద్వేల్ నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా 1,38,763 మంది లబ్ధిదారులకు రూ.1,268.73 కోట్లు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ అందింది. అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనార్టీలకు చెందిన 88,214 మందికి రూ.787.72 కోట్లు చేరింది. బద్వేల్ నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా లభించిన మొత్తంలో దాదాపు 62 శాతం బడుగు, బలహీన వర్గాలకు చేరినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. అందులో బీసీలకు రూ.476.20 కోట్లు, ఎస్సీలకు రూ.252.63 కోట్లు, ఎస్టీలకు రూ.18.57 కోట్లు, మైనార్టీలకు రూ.40.32 కోట్లు లభించింది. నాన్ డీబీటీ ద్వారా మరో 1,35,844 మందికి రూ.378.12 కోట్లు లబ్ధి చేకూరింది. మొత్తంగా పరిశీలిస్తే రూ.1,646.85 కోట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా అర్హులకు లబ్ధి కలిగింది. ఇంతటి భారీ స్థాయిలో లబ్ధిదారులకు మునుపెన్నడూ ప్రభుత్వం ద్వారా లభించిన చరిత్ర లేదని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.

సమపాళ్లలో అభివృద్ధి సంక్షేమం



వైఎస్సార్‌సీపీ సర్కార్ సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో ప్రాధాన్యత ఇచ్చింది. ఎప్పుడూ చూడని సామాజిక న్యాయం పాటించింది. కేబినేట్ కూర్పులో 70శాతం మంది మంత్రులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పించారు. అత్యున్నత హోదా కల్గిన రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇచ్చారు. పేదల జీవితాలు మార్చాలనే సంకల్పంతో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారు. గతంతో పోల్చుకుంటే పేదల జీవన స్థితిగతుల్లో సమూలమార్పులు లభించాయి. అవినీతికి అస్కారం లేకుండా నేరుగా లబ్ధి దారులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. – డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్సీ

పేదలకు రాజ్యాధికారం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు రాజ్యాధికారం కట్టబెట్టింది. మునుపెన్నడూ లేని విధంగా బడుగులకు సమున్నత గౌరవం దక్కింది. తర తమ భేదం లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు లభించాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉన్నతికి విశేషంగా కృషి చేసింది. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉంది. అవకాశవాదిగా ముద్రవేసుకున్న చంద్రబాబు కుయుక్తులకు దీటుగా జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. – డాక్టర్ సుధా ఎమ్మెల్యే, బద్వేల్

అంబేడ్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి



మాట్లాడుతున్న ఆకేపాటి అమర్‌నాథరెడ్డి

కడప కార్పొరేషన్: విజయవాడలో ఈనెల 19న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనంలో 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, కడప నగరమేయర్ కె.సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం కడపలోని పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్ అధ్యక్షతన ఎస్సీ విభాగం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు అత్యంత గౌరవం, విలువ ఇచ్చి ఆయన ఆశయసాధన మేరకు రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారన్నారు. దళిత గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో 17 మంది మంత్రులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన వారు ఉండడం గర్వకారణమన్నారు.భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అగ్రభాగం అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ దళిత గిరిజన బలహీన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అత్యున్నత స్థితికి తేవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించి దేశంలోనే గొప్ప ఖ్యాతిని సంపాదిస్తున్నారన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్‌కుమార్, కార్పొరేటర్లు కె.బాబు, ఆర్.చెన్నయ్య, కో ఆప్షన్ సభ్యురాలు బండి మరియలు, వైఎస్సార్ సీపీ నాయకులు మేసా ప్రసాద్, లక్ష్మినారాయణ, శ్యాసంన్, సునీల్, చినబాబు, చిన్ని,జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

భళిరా... బసవన్నా..

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



బండను లాగుతున్న ఎద్దులు

కడప కల్చరల్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా కడప రెడ్డి సేవా సమితి ఎద్దుల బండలాగుడు పోటీ నిర్వహించింది. ఆదివారం స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో ఈ పోటీని ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 23 జతల ఎద్దులు ఈ పోటీలో పాల్గొన్నాయి. రెడ్డి సేవా సమితి కార్యదర్శి లెక్కల కొండారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు గత మూడు ఆదివారాల్లో పలు పోటీలు నిర్వహించామన్నారు ఈ పోటీకి మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి కూడా ఎద్దుల జతలు వచ్చాయి. ముఖ్య అతిథులుగా కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రనాథ్, వైవీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షులు కె.నాగిరెడ్డి, కోశాధికారి గుడ్ల ఆదినారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు, రెడ్డి జన సంఘ అధ్యక్షులు మద్దికె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు దాదాపు రెండు వేల మందికి పైగా జనం తరలి వచ్చారు.

- ఈనెల 13న కడలోని రాజీవ్‌మార్గ్‌లో ఏర్పాటు చేసిన యోగి వేమన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు లెక్కల కొండారెడ్డి తెలిపారు. సంక్రాంతి సంబరాల పోటీలలో విజేతలైన వారికి అదేరోజున బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

విజేతల వివరాలు

ప్రథమ బహుమతి: బీరం సుబ్రమణేశ్వరరెడ్డి, ఎస్.కొత్తూరు, నంద్యాల జిల్లా

ద్వితీయబహుమతి: చిట్టిబోయిన భరత్ కుమార్‌యాదవ్, కీర్తిపల్లె. మామిళ్ళ సుబ్బారెడ్డి,సి.కొత్తపల్లె

తృతీయ బహుమతి: బేస్త శ్రీరాములు,వరదాయపల్లె,అనంతపురం, పులగం తిషగ్నరెడ్డి, జస్విత‌రెడ్డి, కుంచనపల్లె, గుంటూరు జిల్లా, సాకం బ్రహ్మానందరెడ్డి, మాసనపల్లె (సైరా), కవ్వా బాలయ్య పత్తూరు, వైఎస్సార్ జిల్లా, అయూబ్‌బాష, వెలుగోడు, నంద్యాల జిల్లా, మార్తల వెంకటసుబ్బారెడ్డి, రంగసాయిపల్లె, వైఎస్సార్‌జిల్లా

నీరుగట్టు.. మెరిసే పట్టు

- పట్టు చీరలకు కేరాఫ్ నీరుగట్టువారిపల్లె
- ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి కింద అవార్డు



పట్టుచీర జరీని సరి చేస్తున్న చేనేత కార్మికుడు

మదనపల్లె సిటీ: పట్టు చీరలతో మగువలను మురిపించిన నీరుగట్టువారిపల్లె చేనేత ఖ్యాతి జాతీయ స్థాయిలో మార్మోగింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ ప్రవేశపెట్టిన వన్ డిస్ట్రిక్ట్– వన్ ప్రొడక్ట్(ఒక జిల్లా– ఒక ఉత్పత్తి) కింద మదనపల్లె చేనేత పట్టుచీర ఎంపికైంది అవార్డు కూడా వచ్చింది.ప్రసిద్ధి చెందిన ఇక్కడి నేత చీరలను పరిశీలించి తగిన హోదా ఇచ్చింది. ఈ నేపథ్యంలో నీరుగట్టువారిపల్లె చేనేత చరిత్రను, ప్రత్యేకత గురించి కథనం....

అన్నమయ్య జిల్లాకు నీరుగట్టువారిపల్లె పట్టుచీర కీర్తికిరీటంలా నిలుస్తోంది. జిల్లాలో అధికంగా చేనేతమగ్గాలు ఉన్న ఏకైక ప్రాంతం మదనపల్లె(నీరుగట్టువారిపల్లె). ఇక్కడి నేతన్నలు దేశంలోని ఇతర రాష్ట్రాలకే కాక విదేశాలకు సైతం పట్టుచీరలను ఎగుమతి చేస్తూ అగ్రస్థానంలో నిలుస్తున్నారు. పట్టు చీరలు అనగానే ప్రతి ఒక్కరికీ టక్కున గుర్తు కొచ్చే పేరు కంచి, ధర్మవరం, గద్వాల, మంగళగిరి,ఉప్పాడ, వెంకటగిరి ..ఈ ప్రాంతాల్లో తయారయ్యే చీరలకు ఒక్కో రకమైన విశిష్టత ఉంటుంది. వీటితో సమానంగా నాణ్యతలో, మన్నికలో ఏ మాత్రం తీసిపోకుండా పట్టుచీరల తయారీ కేంద్రంగా అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లె (సిల్క్‌టౌన్) గుర్తింపు పొందింది. మిక్సింగ్ లేకుండా పూర్తి పట్టుతో, కేవలం మగ్గాల మీద మన్నికైన అపురూపమైన డిజైన్ల చీరలను తయారు చేయడం ఇక్కడి చేనేత కళాకారులు ప్రతిభ. నేతన్నకు పూర్వ వైభవం దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి.

- నీరుగట్టువారిపల్లెకు చెందిన కొందరు స్థానికులు కర్ణాటకలోని యలహంకలో మగ్గాల మీద చీరలు నేసేందుకు కూలీకి వెళ్లారు. అక్కడ సంపాదించిన అనుభవంతో సొంత మగ్గాలు నెలకొల్పి ఇక్కడ నేసిన చీరలు అక్కడకు తీసుకెళ్లి అమ్మడం ప్రారంభించారు. చేనేత చీరల తయారీలో సుమారు 25 వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధి పొందుతున్నారు. ఏటా రూ.75 కోట్లకు పైగా టర్నోవర్‌తో దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకు ఎగుమతులు చేస్తున్నారు.
- జిల్లాలో నీరుగట్టువారిపల్లెలోనే చేనేత మగ్గాలున్నాయి. పట్టుచీరల తయారీలో 18 దాకా అనుబంధ రంగాలు ఉంటాయి. రంగుల అద్దకం, డోలు చుట్టడం, పాలిషింగ్, పురిమిషన్,బోట్లు చుట్టడం, రేషం చుట్టడం, అచ్చులు అతకడం తదితర వాటిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు.

వందశాతం పట్టుతో తయారీ

నీరుగట్టువారిపల్లెలో నూలు దారాన్ని ఉపయోగించకుండా 100 శాతం నాణ్యమైన పట్టును వినియోగిస్తూ పడుగు, పేక మొత్తం చేతి మగ్గాల మీద చీరను నేస్తారు. కంచి,ధర్మవరం,హిందూపురం ప్రాంతాల్లో అమ్ముడయ్యే చీరల్లో 60 శాతానికి పైగా చీరలు మదనపల్లె నీరుగట్టువారిపల్లెలో తయారవుతున్నాయి. శ్రావణమాసం, పెళ్లి సమయాల్లో ఇక్కడి షాపులు మహిళలతో కిటకిటలాడుతుంటాయి.నీరుగట్టువారిపల్లె పట్టు చీర జరీ, మోడల్, డిజైన్ బట్టి రూ.3 వేల నుంచి రూ.40 వేల వరకు ఉంటుంది.

▶▶దేశ, విదేశాలకు ఎగుమతులు

నీరుగట్టువారిపల్లెలో తయారైన పట్టుచీరలు ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, న్యూఢిల్లీ, కేరళ రాష్ట్రాలతో పాటు సింగపూర్, మలేషియా, మాల్దీవ్‌లు,అమెరికా, సౌదీ అరేబియా, శ్రీలంక తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. నీరుగట్టువారిపల్లెలో ప్రత్యేకంగా సిల్క్‌షాపులు ఉన్నాయి.

నేతన్నకు అండగా ప్రభుత్వం



నీరుగట్టువారిపల్లెలోని చేనేత కార్మికుల ఉత్పత్తులకు విదేశాల్లోనూ డిమాండ్ ఉంది. అందుకు తగినట్టుగా ప్రభుత్వం నేతన్న నేస్తం పేరుతో ప్రోత్సాహం అందిస్తోంది. దీంతో నేతన్నలకు మేలు జరిగింది. – రమణమ్మ, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్

సదుపాయాలు కల్పిస్తున్నారు



నీరుగట్టువారిపల్లె చేనేత కార్మికులకు ప్రభుత్వం సాయం మెండుగా ఉంది. నేతన్న నేస్తంతో పాటు ప్రభుత్వం కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తోంది. –గుడిటి సుధాకర్, నేత కార్మికుడు

అవార్డు రావడం సంతోషంగా ఉంది

నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు ఓడిఓపి అవార్డు రావడం సంతోషంగా ఉంది. ఇందుకు జిల్లా కలెక్టర్ గిరీషా సహాయ,సహకారాల అందించారు. నీరుగట్టువారిపల్లె పట్టు చీరలు దేశవ్యాప్తంగా విశిష్టను దక్కించుకుంది. అవార్డు రావడంతో చేనేత కార్మికులకు మార్కెటింగ్‌తో పాటు అన్ని రకాల లబ్ధి చేకూరుతుంది. –శ్రీనివాసులురెడ్డి, ఏడీ, చేనేత, జౌళిశాఖ, రాయచోటి

క్లుప్తంగా

హకీ కడప నూతన కార్యవర్గం ఎంపిక


సమావేశంలో మాట్లాడుతున్న హకీ ఏపీ వైస్ ప్రెసిడెంట్ సూర్యప్రకాష్ తదితరులు

పులివెందుల టౌన్ : స్థానిక విజయ గార్డెన్‌లో ఆదివారం హకీ కడప నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎంపికలో హకీ ఆంధ్రప్రదేశ్ నుంచి వైస్ ప్రెసిడెంట్ సూర్యప్రకాష్, డీఎస్ఏ జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. ఇందులో హకీ కడప ప్రధాన కార్యదర్శిగా పులివెందుల ఎం.శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. శేఖర్ ఎంపికపై కడప హకీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

యువకుడి హత్య


మృతుడు అలీసర్

చెన్నూరు : మండలంలోని రామనపల్లిలో అలీసర్ (28) అనే యువకుడు ఆదివారం రాత్రి రామనపల్లెలోని ఎర్ర కాలువ వద్ద దారుణ హత్యకు గురయ్యాడు. కొంతమంది యువకులు, అలీసర్ శనివారం రాత్రి గొడవపడ్డారని, ఆగొడవ కారణంగానే హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ హత్యపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు తెలియజేశారు.

భారీ స్కోరు దిశగా ఆంధ్రా

కడప స్పోర్ట్స్ : కల్నల్ సీకే నాయుడు అండర్-23 మల్టీడేస్ బీసీసీఐ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఆంధ్రా జట్టు బ్యాట్స్‌మన్ చెలరేగడంతో జట్టు భారీ స్కోరు దిశగా సాగుతోంది. కల్నల్ సీకే నాయుడు ట్రోఫీలో భాగంగా కడప నగరంలోని వైఎస్ రాజారెడ్డి-ఏసీఏ క్రికెట్ మైదానంలో ఆదివారం ఆంధ్ర, గోవా జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్రా జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 404 పరుగులు చేసింది. జట్టులోని కె. రేవంత్‌రెడ్డి 287 బంతుల్లో 21 ఫోర్లతో 164 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈయనకు జతగా ఎం. వంశీకృష్ణ 141 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్‌లతో 139 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్‌మన్ ఎం. హేమంత్‌రెడ్డి 97 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్‌లతో 92 పరుగులతో క్రీజులో ఉన్నాడు. గోవా జట్టు బౌలర్ మనీష్ కకోడ్ 2 వికెట్లు తీశాడు.

అందరికీ సంక్షేమం అందించిన సీఎం


వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మనోహర్ రెడ్డి

- వైఎస్‌ఆర్‌సీపీని మరోసారి అధికారంలోకి తెచ్చుకుందాం
- వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డి పిలుపు
- ప్రతి వర్గానికి సంక్షేమం, ప్రతి ప్రాంతం అభివృద్ధికి కృషి జరిగింది
- ప్రతి పక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ గెలుపుకోసం ప్రతి న్యాయవాది అహర్నిశలు శ్రమించాలి

కడప అర్బన్ : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాల ప్రజలకు అందచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి.. వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కడప నగర శివార్లలోని 'మాధవి కన్వెన్షన్'లో వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అప్పటి సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి సాధించలేదన్నారు. వారు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఏవీ అమలు చేయకపోవడంతో పాటు వాటిని వెబ్‌సైట్‌లో నుంచి కూడా తొలగించేశారన్నారు. చంద్రబాబు తాను పాల్పడిన అక్రమాలపై ఈడీ, సెంట్రల్ జీఎస్‌టీ కమిటీ వారు చేసిన విచారణలో షెల్ కంపెనీల ద్వారా ఆయనకు నేరుగా 371 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందనీ, అలాగే ఐఆర్ఆర్, ఫైబర్‌గ్రిడ్, అసైన్‌మెంట్ ల్యాండ్ వ్యవహారాలతో పాటు పలు అవినీతి కార్యక్రమాలకు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు అక్రమార్జనకు పాల్పడ్డారన్నారు. అభివృద్ధి కంటే స్కాంలకే ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఇందుకు భిన్నంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యతను కల్పించారన్నారు. దాదాపు 31 లక్షల మందికి ఇళ్లను ఇచ్చేందుకు కృషి జరుగుతుంటే మరోవైపు చంద్రబాబు తన అనుభవంతో వాటిని ఇవ్వకుండా కోర్టులలో పిటీషన్ వేయించి అడ్డుకున్నారని గుర్తు చేశారు. తాజాగా 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'పై దుష్ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ అధికారంలోకి వస్తే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంవైపుగా నడిపిస్తారన్నారు. ఇందుకోసం ప్రతి న్యాయవాది తమవంతుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తమ దగ్గరకు వచ్చే వారికి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఏడీజే స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. మల్లికార్జున ప్రార్థనతో సమావేశం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు మస్తాన్‌వల్లీ, సీనియర్ న్యాయవాది సుదర్శన్ రెడ్డి వందన సమర్పణ చేశారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీల నుంచి విచ్చేసిన న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడు బాగుండాలని కోరుకున్న సీఎం



రాష్ట్రంలోని ప్రతి పేదవాడు బాగుండాలని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరువాత ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరుకున్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే బాగా చదువుకోగలుగుతాడనీ సీఎం జగన్ మోహన్ రెడ్డే స్వయంగా మధ్యాహ్న భోజనం మెనూను తయారు చేయించి అమలులోకి తీసుకొచ్చారు. రాష్ట్రంలో బార్ కౌన్సిల్ సంక్షేమం కోసం రూ. 100 కోట్లు కేటాయించారు. అందులో వారి సంక్షేమం కోసం ఇప్పటికే రూ. 28 కోట్లు నిధులను విడుదల చేశారు.

- ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, జెడ్పీ చైర్మన్

న్యాయవాదులు నా నేస్తాలన్న జగనన్న



న్యాయవాదుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాను పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు న్యాయవాదులంతా నా నేస్తాలు అంటూనే.. జూనియర్ న్యాయవాదులు తమ వృత్తిలో నిలదొక్కుకునేందుకు కృషి చేశారు. ప్రతి నెలా వారికి రెమ్యునరేషన్ రూపంలో రూ.5 వేలు చొప్పున మూడేళ్ల పాటు ఇచ్చారు. ఈ ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది.

-జింకా విజయలక్ష్మి, పద్మశాలీయ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్

ప్రతి న్యాయవాది కీలకపాత్ర పోషించాలి



సమాజంలో డాక్టర్లు, న్యాయవాదుల వద్దకు వచ్చే వారు తప్పకుండా వారి మాటలకు విలువనిస్తారు. వైఎస్‌ఆర్‌సీపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో అవగాహనకు తీసుకొచ్చేలా కృషి చేయాలి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే ప్రతి గ్రామ పంచాయతీకి సచివాలయం, వైఎస్‌ఆర్ క్లినిక్, ఆర్‌బీకేలను ఏర్పాటు చేసి సంక్షేమాన్ని ప్రజలకు మరింత చేరువ చేశారు. ఎన్నికల్లో మళ్లీ వైఎస్ ఆర్‌సీపీని అధికారంలోకి తీసుకుని వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలి.

- ఎ.మల్లికార్జున రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్

రాజకీయపార్టీలకు అతీతంగా పథకాల అమలుకు కృషి



రాజకీయపార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించేందుకు కృషి చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే. నాడు-నేడు కార్యక్రమాల్లో భాగంగా ప్రతి పాఠశాలతో పాటు, ఆసుపత్రుల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేశారు. న్యాయవాదుల సంక్షేమం కోసం తమ వంతుగా కృషి చేశారు. లా నేస్తంతో ప్రతి జూనియర్ న్యాయవాదిని ఆదుకున్న ఆయన్ను మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

- జీ.వి రాఘవరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రీజనల్ కో ఆర్డినేటర్

మానవతతో ఆలోచించిన సీఎం



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు జిల్లాలో ప్రత్యేకంగా మా బద్వేల్ నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రి ఒక్క జగనన్న మాత్రమేననీ గర్వంగా చెప్పుకోగలుగుతున్నాం. చెప్పిన మాట ప్రకారం అనతికాలంలోనే సెంచురీ ప్యానెల్స్ ఫ్యాక్టరీని తీసుకుని వచ్చి ప్రజల, ప్రాంత అభివృద్ధికి కృషి చేశారు. మానవతకు మారుపేరుగా మనం సీఎం వైఎస్ జగనన్నను చెప్పుకోవచ్చు.

- డాక్టర్ దాసరి సుధ, బద్వేల్ ఎమ్మెల్యే

న్యాయవాదులు ప్రధానపాత్ర పోషించాలి



జిల్లాలో రానున్న ఎన్నికల్లో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలను వైఎస్‌ఆర్ సీపీనే కైవసం చేసుకునేందుకు వైఎస్‌ఆర్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు ప్రధాన పాత్ర పోషించాలి. రైతు కుటుంబాల నుంచి వచ్చిన న్యాయవాదులు జిల్లాకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. జిల్లాలో సాగునీటి ప్రాజెక్ట్‌లకు సంవృద్ధిగా నీటిని నిల్వ వుంచేందుకు, తీసుకుని వచ్చేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారు. తద్వారా ప్రాజెక్ట్‌ల నుంచి నీరు వ్యవసాయ పొలాలకు అందించడం ద్వారా కరువును దూరం చేసి సస్యశ్యామలమయ్యేలా చేశారు. రాబోయే కాలంలో కడప కేంద్రం 'హెల్త్ హబ్'గా మారనుంది. కడప నగరంలో విశేషంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టగలిగాం.**- కె. సురేష్‌బాబు, వైఎస్‌ఆర్‌జిల్లా, పార్లమెంట్ అధ్యక్షుడు, కడప నగర మేయర్**

నవశకం



వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా లభించని సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష ద్వారా సత్వరమే అందుతున్నాయి. దయనీయ స్థితిలో ఉన్న సర్కారు బడుల రూపురేఖలు నాడు-నేడుతో ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. సొంతంగా సెంటు స్థలం కొనే స్థోమత లేక.. అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న పేదల సొంతింటి కల సాకారమవుతోంది. వెరసి పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-సాక్షి నెట్‌వర్క్

పాఠశాల రూపురేఖలు మారాయి



గతంలో మా పాఠశాల అధ్వానంగా ఉండేది. గదుల కొరత ఉండేది. నాడు-నేడుతో అదనపు గదులు, మరుగుదొడ్లు నిర్మాణం, తరగతి గదుల మరమ్మతులు చేపట్టారు.కొత్తగా బెంచీలు, ఫ్యాన్లు వచ్చాయి. ఇంటిరాక్టివ్ ఫ్లాట్‌ప్యానలు, బైజూస్ కంటెంట్‌తో కూడిన బోధనతో పాటు విద్యా ప్రమాణాలు పెరిగాయి. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం తీర్చిదిద్దింది.

- మోహన్‌రావు, టీచర్, జెడ్పీహెచ్ఎస్, మదనపల్లె

జగనన్న నాకు ఇల్లు ఇచ్చారు



మేమంతా ఒకే ఇంట్లో ఉంటూ జీవనాన్ని గడిపేవారం, ఇళ్లు కూడా చిన్నది కావడంతో ఇబ్బందికరంగా ఉండేది. రోజువారి కూలికి వెళ్లి జీవనాన్ని కొసాగించే మేము బాడుగ ఇండ్లలో ఉండలేని పరిస్థితి మాది. ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడేవారం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదల కోసం ఇళ్ల మంజూరు చేయడంతో మాకు సిద్దవటంలోని జగనన్నకాలనీలో ఇండ్లు మంజూరు చేశారు. అక్కడ ఇండ్లు కట్టుకుంటున్నాం. నాకు సొంత ఇళ్లు అనేది ఉండటంతో దిగులు పోయింది.

- పాలెం అశ్వని, గాంధీవీధి, సిద్ధవటం

మద్యంషాపు సేల్స్‌మెన్‌పై దాడి


గాయపడ్డ మునీంద్రనాయక్


మునీంద్రనాయక్ కుటుంబసభ్యులతో చర్చిస్తున్న డీఎస్పీ కేశప్ప, ఇన్‌చార్జ్ సీఐ వలీబాషు

మదనపల్లె : మద్యంషాపులో చిల్లర విషయమై సేల్స్‌మెన్, కొనుగోలుదారులకు మధ్య తలెత్తిన వివాదంలో ముగ్గురు వ్యక్తులు సేల్స్‌మెన్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదుమేరకు ముగ్గురు నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ,ఎస్టీ, దాడికేసు నమోదుచేసినట్లు డీఎస్పీ కేశప్ప, టూటౌన్ ఇన్‌చార్జ్ సీఐ వలీబాషు తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలు.. పట్టణంలోని చిత్తూరుబస్టాండు సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణం(భవానీవైన్స్)లో బాకావానితోపుకు చెందిన బాణావత్ మునీంద్రనాయక్(31) సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి 8గంటల సమయంలో బసినికొండకు చెందిన సయ్యద్‌బాషా, షామీర్‌బాషా, ముబారక్‌లు మద్యం కొనుగోలు చేసేందుకు షాపుకు వచ్చారు. మద్యం కొనుగోలు తర్వాత సేల్స్‌మెన్ మునీంద్రనాయక్ రూ.10 చిల్లర ఇవ్వాల్సి వచ్చింది. తనవద్ద చిల్లర లేదని, మద్యానికి సరిపడా మొత్తం ఇచ్చి తీసుకువెళ్లాల్సిందిగా ముగ్గురికి సూచించడంతో, వారు షాపులో చిల్లర లేకుండా వ్యాపారం ఎలా చేస్తున్నావంటూ గొడవకు దిగారు. ఈ క్రమంలో ఇ మాటామాటా పెరిగి ఒకరిపై ఒకరు దాడిచేసుకునే వరకు వెళ్లింది. దాడిలో మునీంద్రనాయక్ తలకు తీవ్రగాయం కావడంతో స్థానికులు అతడిని మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆదివారం ఉదయం డీఎస్పీ కేశప్ప, ఇన్‌చార్జ్ సీఐ వలీబాషు... సేల్స్‌మెన్ కుటుంబసభ్యులతో చర్చించి, నిందితులపై దాడికేసుతో పాటుగా హత్యాయత్నం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేస్తామని చెప్పారు.

ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు


విజేతలకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీలను అందచేస్తున్న జేవీవీ నేతలు, డైట్ అధ్యాపకులు

రాయచోటి అర్బన్ : విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించేందుకే చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభుచరణ్, ప్రకాష్‌రెడ్డిలు తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆదివారం డైట్ సభా భవనంలో జిల్లాస్థాయి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిన్నాఫౌండేషన్ చైర్మన్ జిన్నాషరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే వివిధరకాల పోటీపరీక్షలలో పాల్గొనాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేంతవరకు ఆపకుండా ప్రయత్నాలను చేస్తూనే ఉండాలంటూ కోరారు. అమెరికాలో నివాసముంటున్న గౌతమ్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక నిర్వహించే మంచి కార్యక్రమాలకు తనవంతు సహాయం అందిస్తానన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఫ్రిబవరి 7,8 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికలకు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు వై.సి.రెడ్డెప్పరెడ్డి, శ్రీదేవి, అసదుల్లాబాష, నాగేశ్వరరావు, జిల్లా సైన్స్‌అధికారి ఓబులరెడ్డి, జెవివి నేతలు హరీంద్రనాథశర్మ, రౌఫ్‌బాష, ఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి, మధుసూదన్ రాజు, శివారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పోటీల విజేతల వివరాలు

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్‌పోటీలలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటిస్థానంలో విద్యార్థులు హరీష్‌రావు, రాజు, తేజశ్రీ, జునేద్ ఎంపికయ్యారు. ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రశాంత్‌రెడ్డి, ఆఫ్తాబ్, ప్రణవి ఎంపికయ్యారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి


మృతిచెందిన విద్యార్థి వెంకటేష్

కలికిరి : అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలో పల్లవోలు గ్రామం తూర్పుపల్లికి చెందిన గుర్రంకొండ కృష్ణమూర్తి కుమారుడు గుర్రంకొండ వెంకటేష్ అలియాస్ వంశీ (19) కలికిరిలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాడు. ఆదివారం పొలం వద్దకు వెళ్లిన విద్యార్థి ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకెళ్లి వెతికారు. అక్కడ విగతజీవిగా పడివున్న కుమారున్ని గమనించి, కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కలికిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాల్మీకిపురం సీఐ సురేష్ కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, స్థానికులను విచారించారు.

వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి సాధ్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చింతపర్తి పంచాయతీ చారావాండ్లపల్లికి చెందిన పల్లవు నరసింహులు, నాగరాజ, బాలాజీ, ఆదినారాయణ, లక్ష్మీదేవి తదితర కుటుంబాలు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో సుమారు 10కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నవరత్నాల ద్వారా ప్రజలకు నేరుగా పథకాలను వారి ఖాతాల్లో జమ చేస్తూ.. ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, నాయకులు ఓరుగంటి రమేష్, లక్ష్మినారాయణరెడ్డి, ఫారుఖ్, కిరణ్ కుమార్, వెంకట్రమణ, చింతల వెంకట్రమణారెడ్డి, కేశవ రెడ్డి, రాయుడు, నీళ్లభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌సీ ఏపార్టీకైనా ఎక్స్‌ట్రా లగేజ్

ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు : ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య ఏ పార్టీకైనా ఎక్స్‌ట్రా లగేజిలాంటి వాడని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవితకాలంలో తపస్సు చేసినా వార్డు మెంబర్‌గా కూడా గెలవలేడని, పార్టీ అధినేతలకు మాటలు చెప్పి పదవులు అనుభవిస్తూ అన్ని పార్టీలకు ద్రోహం చేసిన ఏకైన వ్యక్తి సి.రామచంద్రయ్య అని ఘాటుగా విమర్శించారు. తెలుగుదేశం, ప్రజారాజ్యం, వైఎస్సార్‌సీపీ ఇలా సొంత పబ్బం గడుపుకోవడానికి ఎన్ని పార్టీలైనా మారతారని ధ్వజమెత్తారు. రామచంద్రయ్య పార్టీ మారటంపై వైఎస్సార్‌సీపీలో ఉన్న కాపులు ఎంతో ఆనంద పడుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాటి నుంచి ప్రజల్లో తిరిగిన దాఖలాలు లేవన్నారు. కేవలం పదవి అనుభవిస్తూ ఇంట్లో కూర్చునే వ్యక్తి ఏ పార్టీకి అవసరం ఉండదన్నారు. టీడీపీ నాయకులు గతిలేక ఆయనను పార్టీలో చేర్చుకున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జనరంజక పాలన అందిస్తూ దేశంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రోల్‌మోడల్‌గా నిలిచారని గుర్తుచేశారు. రామచంద్రయ్య వైఎస్సార్ సీపీలో పదవులు అనుభవించి ఈ రోజు టీడీపీలో చేరి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు పలికినట్టు ఉందని ఎద్దేవా చేశారు.

సాక్షి స్పెల్‌బీ సెమీస్‌కు విశేష స్పందన


హోలీ గ్రీన్ పాఠశాలలో నిర్వహించిన సాక్షి స్పెల్‌బీ సెమీ ఫైనల్ పరీక్షను రాస్తున్న విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంగ్లిష్‌పై విద్యార్థుల్లో అవగాహన కల్పించి, వారిలో నైపుణ్యం, ఆసక్తిని పెంపొందించేందుకు ఏటా సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా స్పెల్‌బీ పరీక్షలు నిర్వహిస్తోంది. తద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభకు పదునుపెడుతోంది. ప్రాథమిక, క్వార్టర్, సెమీఫైనల్, ఫైనల్ నాలుగు దశల్లో స్పెల్‌బీ నిర్వహించి.. ఫైనల్‌లో సత్తా చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందిస్తోంది. ఈ పరీక్షకు ప్రధాన స్పాన్సర్‌గా డ్యూక్స్ వ్యాఫీ, అసోసియేషన్ స్పాన్సర్‌గా రాజమండ్రికి చెందిన ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవహరిస్తున్నాయి. ఎప్పటిలానే ఈ ఏడాది సైతం విద్యార్థులు ఈ పరీక్షకు అధిక సంఖ్యలో హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. అందులో భాగంగా ఆదివారం తిరుచానూరు రోడ్డు, శ్రీనివాసపురంలోని హోలీ గ్రీన్ పాఠశాలలో స్పెల్‌బీ సెమీఫైనల్స్ నిర్వహించారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పరీక్షలో విజేతలకు సెమీఫైనల్స్ (మూడో రౌండు) పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు ఉమ్మడి చిత్తూరు, వైఎస్సార్ కడప, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు.